https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం/డిసెంబర్/19/2022
https://vijayamdaily.com

# బ్రహ్మణ సంక్షేమానికి కృషి చేస్తా

- -ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండటమే నా లక్ష్యం
- -వెలుగుమట్లలో అపరకర్మ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం, డిసెంబర్ 19(విజయంన్యూస్):**
ఖమ్మం నగరంలోని పంచాక్షరి కాలనీ, వెలుగుమట్లలో రూ. 75 లక్షల అంచనాలతో నిర్మించనున్న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అపర కర్మ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కెవి. రమణా చారితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాహ్మణులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు జరిగేలా ఈ భవనాన్ని బాహ్మణ సదనంగా నామకరణం చేయాలని అన్నారు. నిర్మాణ స్థలం చాలా విలువైనదని, మిగతా 2లో..

# పేదలకు నామ..అభయం

- -నామాలో పరిమళించిన మానవత్వం
- -నలుగురికి రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులు
- -చిన్నారి వైద్యానికి ఎల్వోసీ మంజూరు



బాధితులకు ఎల్వోసీ అందజేస్తున్న దృశ్యం

లోపలి పేజీలో

"పలుమఱు
శపధంబులు,
నంజలియును,
నభివాదముయున్, సామప్రియ
భాషలు,మిథ్యా వినయంబుల్ గలయవి
దుష్ట స్వభావ కాపురుషులకున్"

సమాజంలో కీర్తింపబడేందుకు పదేపదే మంచి మాటలు మాట్లాడటం, అభివాదం చేయటం, వినయంగా ఉండటం వంటి స్వభావం దుష్ట వారికి ఉంటాయని ఆదికవి నన్నయ ఓ పద్యంలో వివరిస్తాడు. అదే మాదిరిగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల వద్ద వినమ్రుడై ఉంటూ వారి వెనక గోతులు త్రవ్వే ఓ ప్రజా ప్రతినిధి స్వభావం వెలుగులోకి వచ్చింది.

*నూగురు వెంకటాపురం, డిసెంబర్ 19(విజయం న్యూస్):*

# మంచోడి ముసుగులో.. ప్రజాప్రతినిధి లీలలు

- -1/70 చట్టం విషయంలో ముఖ్య శాఖలోని ప్రధాన అధికారిపై చిందులు
- - ఏజెన్సీ రద్దుకై పె(గ)ద్దల వ్యూహం
- - ఖద్దర్ ధరించి ఖజాన దోపిడీ
- - అడ్డ దారిలో ధనం. .దొడ్డి దారిలో అధికారం
- - మెప్పు కోసం మంచి ముసుగు.

2లో..




## రేపు ఖమ్మంలో చంద్రబాబు పర్యటన

- -నాయకన్ గూడెం వద్ద ఘనస్వాగతం
- -నాయకన్ గూడెం నుంచి ఖమ్మం నగరం వరకు మోటర్ సైకిళ్ల ర్యాలీ
- -కేశ్వాపురంలో ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ
- -సర్దార్ పటేల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
- -భారీగా ఏర్పాట్లు చేస్తున్న పార్టీ నాయకత్వం
- -ఇంటింట తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించిన టీడీపీ శ్రేణులు
- -ముమ్మర ప్రచారం.. నేడు రాష్ట్ర నాయకత్వం ఖమ్మం వచ్చే అవకాశం

2లో..



# బ్రహ్మణ సంక్షేమానికి కృషి చేస్తా



(మొదటిపేజీ తరువాయి)

నూతన కలెక్టరేట్ కు దగ్గరలో వున్నదని, స్థల దాత మాదిరాజు సీతారామరావు కు మంత్రి అభినందించారు. తెలంగాణా ప్రభుత్వంఏర్పడ్డాక ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొట్టమొదటి పరిషత్ బాహ్మణ సంక్షేమ పరిషత్ అని, ప్రతి సంవత్సరం బాహ్మణ సంక్షేమ పరిషత్ కు రూ. 100 కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అర్చకులకు ట్రెజరీ ద్వారా వేతనం ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం కూడా తెలంగాణ అని మంత్రి తెలిపారు. వివేకానంద విదేశీ విద్యా పథకం క్రింద బ్రాహ్మణ పిల్లలకు విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి రూ. 20 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికి ఈ పథకం క్రింద 637 మంది విద్యార్థులకు రూ. 64 కోట్లు కేటాయించామన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపార వేత్తలకు ప్రోత్సాహం క్రింద ఇప్పటి వరకు 3647 మందికి రూ. 103 కోట్లు రూ. 5 లక్షల సబ్సిడీతో అందించామన్నారు. యాదాద్రిని ఒక అద్భుత దేవాలయంగా తీర్చిదిద్దారని, జీర్ణ దశలో ఉన్న ఖమ్మంలోని లక్ష్మీ నరసింహస్వామి స్తంభాద్రి దేవాలయాన్ని అభివృద్ధి పర్చాలన్నారు. పేదవారు ఏ కులంలో ఉన్న పేదవారేనని, అందుకే ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అగ్ర కులాలవారికి వర్తింపజేసిందన్నారు. సంక్షేమం, చదువులో కులం లేదని, అభివృద్ధికి ప్రాంతం లేదని, అన్నిటినీ సమాన దృష్టిలో చూస్తుందని ఆయన తెలిపారు. కాళేశ్వరం లాంటి బృహత్తర ప్రాజెక్టును 3 సంవత్సరాల్లో పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. హైదరాబాద్ లో 6 ఎకరాల స్థలంలో ఇంద్ర భవనంలా బాహ్మణ సదనం నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డా. కె.వి. రమణా చారి మాట్లాడుతూ, బ్రాహ్మణ పేదవారి సంక్షేమానికి చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్, సూర్యాపేట లలో నిర్మించిన బ్రాహ్మణ సదనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో నిర్మించనున్న భవన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాహ్మణులు శాఖల జోలికి వెళ్లకుండా ఐక్యమత్యంగా ఉండి, పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, సీఎం సీపీఆర్వో, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ వనం జ్వాలా నర్సింహారావు, ఆర్ ను బి ఇఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్,బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఖమ్మంలో చంద్రబాబు పర్యటన



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఖమ్మం జిల్లా పర్యటన ఖారారైంది. ఎన్నో రోజుల నుంచి చంద్రబాబు పర్యటనను ఏర్పాటు చేయాలని భావిస్తున్న జిల్లా పార్టీ నాయకుల కల ఇప్పుడు నేరవేరింది. మరో ఏడాది సమయంలో జనరల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు గాను చంద్రబాబు నాయకుడు ముందుగా ఖమ్మం జిల్లాను ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభ, పలు చోట్ల ఎన్టీఆర్ విగ్రహాలను అవిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జ్ఞానేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఇంటింట తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో, అన్ని గ్రామాల్లో ఇంటింట తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలు, హొర్డింగ్ లు, బెలూన్స్, తోరణాలు, విద్యుత్ స్థంబాలకు పార్టీ జెండాలను ఏర్పాటు చేశారు. ఎక్కడ చూసిన పార్టీ జెండాలు, కొన్ని కూడలిలలో పార్టీ హొర్డింగ్ లే కనిపిస్తున్నాయి. అలాగే సర్ధార్ పటేల్ స్టేడియంలో కూడా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేజీ, జనం బాగా తరలివస్తే అంతకు తగట్టుగా ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమైయ్యారు. ముఖ్యంగా జన సమీకరణకు నాయకత్వం, కార్యకర్తలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారు లక్షన్నర నుంచి రెండు లక్షల మందిని తరలించే ఏర్పాటు జరుగుతున్నాయి.

**స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాష్ట్ర నాయకులు**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైయ్యే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయడానికి ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, సుబ్బారావు స్థానిక సర్ధార్ పటేల్ స్టేడియం ను పరిశీలించారు. విగ్రహావిష్కరణ చేయబోవు పాతర్లపాడు, కేశవపురం విగ్రహా స్థలాలను పరిశీలించారు అనంతరం పార్టీ కార్యాలయానికి వచ్చిఅక్కడి ఏర్పాట్లను పరిశీలించారు తగు సూచనలు సలహాలు తెలిపారు. అలాగే ప్రతి రోజు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ముఖ్యనాయకత్వం వచ్చి పరిశీలించి వెళ్తున్నారు.

**ఖమ్మంలో భారీ బైక్ ర్యాలీ..**

**ఖమ్మం నగరం అంతా పసుపుమయం చేసిన తెలుగు తమ్ముళ్లు**

ఖమ్మం నగరంలో పార్లమెంటు అధ్యక్షులు శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు వడ్డెం విజయ్, 60 డివిజన్ ల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఈనెల ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో జరగబోవు జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి బహిరంగ సభ విజయవంతం చేయాలని ఖమ్మం ప్రజలని కోరుతూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి అన్ని డివిజన్లో యువకులు మరియు మహిళలు సైతం ముందుకొచ్చి ఖమ్మం నగర ప్రధాన రహదారులపై జై ఎన్టీఆర్ జై తెలుగుదేశం జై చంద్రబాబు అనే నినాదాలతో ఖమ్మం నగరాన్ని హొరెత్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రహాస్, గుత్తాసీతయ్య, కేతినేని హరీష్, సానిబోయిన శ్రీనివాస్ గౌడ్, ప్యారిస్ వెంకన్న, గుండ పిన్ని నాగేశ్వరరావు, చంద్ర రవికుమార్, నున్నా నవీన్, లేళ్ల లక్ష్మణ్, కుక్కల ఆనందరావు, మందపల్లి రజనీ, తాడిశెట్టి స్వాతి, ఆత్మకూరు స్వప్న, కామ అనిత, రంగిశెట్టి మంగమ్మ, దేవకర్ణ, బుడిగ శ్రీను, జేమ్స్, కృష్ణవేణి, గోపి శంకర్, గోపిరవి, తదితరులు పాల్గొన్నారు.

**షెడ్యూల్ ఇలా..**

చంద్రబాబు నాయుడు ఖమ్మం జిల్లా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈనెల 21న ఉదయం 9.30గంటలకు హైదరాబాద్ లో బయలుదేరగా, మధ్యాహ్నం 2.30గంటలకు నాయకన్ గూడెం కు చేరుకుంటారు. అక్కడ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకుని చంద్రబాబుకు స్వాగతం పలకనున్నారు. అనంతరం పాలేరు, కూసుమంచి మీదగా కేశ్వపురం గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం వెంటనే అక్కడ నుంచి బయలుదేరి వరంగల్ క్రాస్ రోడ్డు మీదగా భారీ ప్రదర్శనగా మయూరి సెంటర్ నుంచి సర్ధార్ పటేల్ స్టేడియం వరకు ర్యాలీ కొనసాగనుంది. అనంతరం ఏర్పాటు చేసిన బారీ బహిరంగ సభలో ఆయన హాజరుకానున్నారు. అనంతరం అక్కడ నుంచి బయలు దేరి రోడ్ వే ద్వారా బోనకల్ మీదగా ఏపీకి చేరనున్నారు.



# మంచోడి ముసుగులో.. ప్రజాప్రతినిధి లీలలు

**నూగురు వెంకటాపురం, డిసెంబర్ 19(విజయం న్యూస్):-** భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల మనుగడకు ఎవరైనా హాని తలపెట్టిన, ప్రమాదంలోకి నెట్టివేసే ప్రయత్నం చేసిన వారిని ఏజెన్సీ నుండి బహిష్కరణ చేసే అధికారాన్ని రాజ్యాంగం కల్పించింది. అదే విధంగా పార్లమెంట్ చట్టాల సైతం వారి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు పాలన పరమైన సంక్షేమ పథకాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రవేశపెట్టాలని సూచిస్తున్నాయి. కానీ గిరిజనులలో నిరక్షరాస్యత మూలాన వారికి చట్టాలపై అవగాహన లోపం ఒక కారణంగా, ఆర్థికపరమైన సమస్యలు మరో కారణంగా ఖద్దర్ చొక్కాల ముసుగు వెనక దాగి ఉన్న నిజాన్ని గ్రహించలేక పోతున్నారనేది మేధావుల అభిప్రాయం.

ఈ మధ్యకాలంలో గిరిజనుల పోరాటాల ఫలితంగా వెంకటాపురం మండల కేంద్రంలోని అక్రమ మార్గంలో స్థిర ఆస్తులను కూడగట్టుకుంటున్న కొందరికి గుణపాఠంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ నోటీసులను జారీ చేసింది. నోటీసులతో హడ లెత్తిన కొందరు ఓ ప్రజా ప్రతినిధిని ఆశ్రయించారు. ఈ అవకాశాన్ని ఓట్ల కోసం మంత్రదండంగా భావించిన అతగాడు మాయల ఫకీర్ వేషం గట్టాడని పలువురి నోటి మాట. అతడిని ఆశ్రయించిన వారిని తన వైపే తిప్పుకుంటూ, గిరిజనులతో సౌఖ్యంగా మెలుగుతూ అటు..ఇటు మెప్పుకోసం చేస్తున్న మాయ లీలలు గుట్టు రట్టయిన విషయంపై మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది.

**అధికారిపై చిందులు**

ఆదివాసుల అమాయకత్వం మూలానే ఏజెన్సీ చట్టాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదనేది అక్షరాశ్యుల అభిప్రాయం. ఈ విషయాన్ని అదునుగా భావించిన ఓ ప్రజా ప్రతినిధి మండలంలో ముఖ్య శాఖలోని ప్రధాన అధికారిపై చిందులు వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దేశంలోనే ఏ ఒక్క రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని, పక్కనే ఉన్న మండలాలలో గాని చట్టం అమలు కావడం లేదు. ఇక్కడ ఎందుకు అమలు చేసేందుకు శ్రద్ధ చూపుతున్నారని ప్రజా ప్రతినిధి చెలరేగిపోయిన విషయం పై మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. భద్రాచలం, చర్ల, మంగపేట, ఏటూరునాగారంలో కూడా చట్టం లేదంటూ, నోటీసులు అందుకున్న కొందరిని కాపాడేందుకు చొరవ చూపాలని అధికారిని డిమాండ్ చేసినట్లుగా సమాచారం.

**ఏజెన్సీ రద్దుకై పె(గ)ద్దల వ్యూహం:**

ప్రజా ప్రతినిధి దూకుడు చూసిన కొందరు పెద్దలు ఈ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మండలంలోని పెద్దలందరూ కలసి తలా ఒక లక్ష రూపాయలు వకీల్ కి సమర్పించి క్షణాల్లో ఏజెన్సీ చట్టాలు లేకుండా చేస్తామని బాహాటంగా చర్చించుకుంటున్నారు. కొందరైతే ఏజెన్సీ ప్రాంతం మీద, ఈ ప్రాంత వాసుల మీద గౌరవంతో ఇన్నాళ్లు గమ్మున ఉంటున్నట్లు వయ్యారి ప్రేమ వలక బోయటం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. త్వరలోనే గిరిజన సంఘాల నాయకులు తలగించుకునేలా పద్మవ్యూహం రచించి తెరపైకి తెచ్చి కొందరు పెద్దలు సవాల్ విసురుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**ఖద్దర్ ధరించి ఖజానా దోపిడీ:**

మండలంలో కొన్నాళ్ల నుండి ఖద్దరు ధరిస్తున్న కొందరు వ్యక్తులపై చర్చ జరుగుతుంది. ముఖ్యంగా మధ్యలో వచ్చిన హంగు, ఆర్భాటాన్ని చూసుకొని రెచ్చి పోతున్న ఓ ప్రజా ప్రతినిధి తీరుపై చర్చ జోరుగా కొనసాగుతుంది.

ఒంటి మీదకు ఖద్దర్ రాగానే సమస్తం అతగాడికి తలొగ్గు తుందన్నట్లుగా వ్యవహరిస్తున్నాడని ఎందరో చెప్పుకోస్తున్నారు. మధ్య కాలంలో వచ్చిన ఆర్భాటాన్ని చూసుకుని ఏజెన్సీ చట్టాలకు సవాల్ విసరడం రాజకీయ భవిష్యత్తుకు ప్రమాదమని పలువురి వాక్కు. అక్షర జ్ఞానంపై మేధో సంపత్తి సాధించి ప్రగల్బాల్ పలికితే మనుగుడికి ఉత్తమం అని మేధావుల అభిప్రాయం.

**అడ్డ దారిలో ధనం..దొడ్డి దారిలో అధికారం:**

ఇతగాడు కొన్నాళ్ల క్రిందట ప్రభుత్వం, అధికారుల కళ్ళు గప్పి చీకటి వ్యాపారాలు జరిపి ఆర్థికంగా స్థిరపడినట్లు వినిపిస్తున్న కథనం. ఆ చీకటి వ్యాపారాలను అడ్డుపెట్టుకొని మండలంలో పేరు మోసిన వ్యాపారస్తులలో ఒకడిగా నిలిచాడని అనేకుల మాట. అక్రమార్కుల రక్షణకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ప్రజా ప్రతినిధి అసలు ఎన్నికకు అనర్హుడిగా మండల వాసులు చెబుతున్నారు. ఈ అధికారాన్ని దొడ్డిదారిలో ఆర్థిక బలంతోనే చేజిక్కించుకున్నట్లు వాదన.మంచి ముసుగులో అందరి మెప్పు కోసం చేస్తున్న లీలలకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నట్లు ప్రజలు చెబుతున్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధి నా లక్ష్యం





## – రూ.90లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

అభివృద్ధి నా లక్ష్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగర ప్రజలందరు సహకరించాలని, తద్వారా మరింతగా అభివృద్ధి జరుగుతుందన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో రూ.90 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులైన సీసీ, డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. వీడీఎస్వోస్ క్యాంపు కార్యాలయం నుండి పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ పై ర్యాలీ గా వెళ్లి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నగరంలోని 57వ డివిజన్ రమణ గుట్టలో రూ.45లక్షలు, 53వ డివిజన్ బొడిపుడి స్థూపం వద్ద రూ.45 డివిజన్ మొత్తం రూ.90 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలిరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని బాబురావు పెట్రోల్ బంక్ చెంతన గల డాక్టర్ ప్రమీల హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన ఎంఎంబి మెడిషైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించి మాట్లాడారు...తెలంగాణ ఉద్యమంలోమీ తండ్రి పోషించిన పాత్ర మరువలేనిదని ఆనాటి ఉద్యమ పటిమ బుడాన్ బేగ్ నాయకత్వ లక్షణాలనుమంత్రి గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు, తెరాసా మాజీ అధ్యక్షులు, దివంగత బుడాన్ బేగ్ తనయుడు డాక్టర్ నియాజ్ ఫర్హత్ వైద్యుడిగా ఎదిగి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే తపనతో దవాఖాన నెలకొల్పడం సంతోషదాయకమని మంత్రి అన్నారు.ా హరిత హోటల్ కు రూ.15కొట్లు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.ఖమ్మం పర్యాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే ఖమ్మం నగరంలో హరిత హోటల్ కు శంకుస్థాపన చేసిన విషయం విదితమే. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ నందు నూతన బస్ స్టాండ్ సమీపంలోనే నిర్మించనున్న టూరిజం హోటల్ నిర్మాణం కోరారు రూ.15కోట్లు నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక కృషి మేరకు అయ నిధులు విడుదల అవడం పట్ల ఖమ్మం నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో టూరిజం హోటల్ నిర్మాణ పనులను నిధులు మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేద మెడిసిన్ విద్యార్థికి శ్రీ విద్యానికేతన్ అధినేత రాంప్రసాద్ ఆర్థిక సహాయం.

### -మంత్రి పువ్వాడ చేతుల మీదుగా చెక్కు అందజేత. -రాంప్రసాద్ ను అభినందించిన మంత్రి పువ్వాడ.

(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)



రెక్కాడితే కానీ డొక్కాడదు ఆ కుటుంబం పరిస్థితి.. అమ్మాయిలు పుట్టారని తండ్రి వారిని చిన్న తనంలోనే వదిలేయడంతో తల్లి కష్టాలను భరిస్తూ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుని చదివించింది. పేదరికంతో కొట్టుమిట్టాడుతూ తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని తపించింది. చదివే లక్ష్యంగా ఎంచుకుని ప్రస్తుత పరిస్థితితులలోని పోటీ ప్రపంచంలో నెగ్గి ఎంబీబీఎస్ ఎంట్రన్స్ (నెట్) లో సీట్ సాధించి శభాష్ అనిపించుకుంది.ఖమ్మం నగరం గోపాలపురానికి చెందిన విద్యార్థిని సూరారపు పూజిత సీట్ సాధించినప్పటికీ దాతల కోసం చూస్తున్న తరుణంలో తన ప్రతిభను, వారి పేదరికాన్ని గుర్తించి శ్రీ విద్యానికేతన్ స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి రాంప్రసాద్ గుర్తించారు. విద్యార్థినికి అవసరం అయ్యే మొదటి సంవత్సర చదువు ఖర్చుల కోసం అవసరమైన రూ.1.20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. చదువులో వెనుకడుగు వేయకుండా ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అతి పేదరికంలో పుట్టి ఆర్థిక స్థితిగతులలో వెనుకబడి ఉన్నా తల్లిదండ్రుల కన్నీటి కష్టాలను దిగమింగుకొని ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణమని మంత్రి పువ్వాడ కొనియాడారు. మొత్తం 5సంవత్సరాలు విద్య పూర్తి అయ్యేందుకు అయ్యే ఖర్చులు ఎర్పటు చేస్తామని భరోసా కల్పించారు. వైద్యురాలు అయి తల్లి కల ను నెరవేర్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థినికి సహాయం చేసేందుకు ముందుకొచ్చిన గొల్లపూడి రాంప్రసాద్ ను మంత్రి పువ్వాడ అభినందించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సతీష్, నాగభూషణం, మోహన్, నర్సింహా, అశోక్, రవి, గోపి, అలీ సాహెబ్, వెంకన్న, శివరామకృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించిన మంత్రి



(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ నూతన కమిటీని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు.గత 25 సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రెస్ క్లబ్ కు ఎన్నికైన నూతన కమిటి మంత్రి పువ్వాడ ను సోమవారం వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరావు లు మంత్రి కి పరిచయం చేశారు. నూతన అధ్యక్షులుగా మైసా పాపారావు, ప్రధాన కార్యదర్శిగా కురాకుల గోపి, ఉపాధ్యక్షులుగా చెరుకుపల్లి శ్రీనివాసరావు , కార్యనిర్వాహక కార్యదర్శిగా వై మాధవరావు, సహాయ కార్యదర్శులుగా మేడి రమేష్ ,ఎల్ సుధాకర్, జనార్ధన్ చారి, కోశాధికారిగా నామ పురుషోత్తం ఎన్నికయ్యారని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, జిల్లా యూనియన్ నాయకులు మురారి, దూరదర్శన్ రమేష్, జనతా శివ, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు కమతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ.







(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

ఖమ్మం నగరం రోటరీ నగర్ ,గుడ్ షపర్డ్ చర్చ్ నందు ఖమ్మం టౌన్ ఫాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా సంబరంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని క్రీస్తు యేసు పుట్టినరోజు ను ఘనంగా జరుపుకుంటామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పంచానికి శాంతిని పరిచయం చేసిన ప్రభువు మార్గం అనుసరణీయమని అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధి ని కొందరు వ్యక్తులు గుర్తించలేకపోవొచ్చు కానీ అభివృద్ధి సజీవ సాక్షిగా నగరంలో ఉన్నాయని అవే చెబుతాయి మంత్రి పువ్వాడ చేసిన అభివృద్ధి గూర్చి పాస్టర్ లు కొనియాడారు.ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరం ఉందని వారి ఎదుగుదలకు తామంతా మీ వెంటే ఉంటామని, ఆ క్రీస్తు యేసు దేవెనలు మంత్రి పువ్వాడ పై ఉండాలని దేవెలను అందజేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పరస్పరం తినిపించుకున్నరు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, మైపాన్ పాల్, సత్యా పాల్, జాన్ కాంతారావు, అనిల్, ఐ ప్రవీణ్ టీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# వేగం వద్దు ప్రాణం ముద్దు, అతివేగం ప్రమాదకరం



**–సిఐ. సిహెచ్ శ్రీనివాస్.**

**అశ్వాపురం, డిసెంబర్ 19,(విజయం న్యూస్)** అతివేగమే రోడ్డు ప్రమాదాలకు మూలమని అశ్వాపురం సిఐ సిహెచ్ శ్రీనివాస్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్క టు వీలర్ వాహనదారుడు హెల్మెట్ ను, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించాలని, ఉదయం, సాయంత్రం వేళలో మంచు అధికంగా పడటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, సాయంత్రం ఉదయం వేళలో ప్రయాణాలు తక్కువ చేసుకోవడం మంచిది అని, అత్యవసరం అయితే తప్ప అని ఈ సందర్భంగా సూచించారు. రోడ్ల మరమ్మతులు జరుగుతున్నాయని వాహనదారులు వాహనం వేగం 40% శాతానికి మించి ప్రయాణించ రాదని, మనం బ్రతకేది మన కుటుంబం కోసమేనని ప్రతి ఒక్కరు కుటుంబాన్ని గుర్తుచేసుకొని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. మండలంలోని పరిసర ప్రాంతం హెవీ వాటర్ ప్లాంట్, మొండికుంట, సీతారాంపురం, గొల్లగూడెం, జగ్గారం, మిట్ట గూడెం ప్రాంతాలలో వాహనాల రాకపోకలతో కాలుష్యమయంగా మారి ప్రమాదాలు నెలకొంటున్నాయి. మనల్ని నమ్ముకొని ఉన్న తల్లిదండ్రులు,అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు,భార్యా పిల్లలు మనకోసం వేయికళ్లతో ఇంటిదగ్గర వేచి చూస్తూ ఉంటారు. అతివేగంతో పోయి రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉంటే పోయిన ప్రాణం తిరిగి రాదు అందుకనే వాహనదారు లు అతివేగాన్ని తగ్గించి ప్రమాదాలను అరికడదాం అని సి ఐ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సముద్రాల జితేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు..సండ్ర

## పాల్గొన్న ఎమ్మెల్సీ తాత మధు,టీఎస్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,జిల్లా ఉద్యాన శాఖ అధికారిణీ అనసూయ



**పెనుబల్లి డిసెంబర్19 (విజయం న్యూస్)**

పెనుబల్లి మండలం బయన్నగూడెం నర్సరీ లో రైతులకు పామాయిల్ మొక్కలను పంపి ణీ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,టీఎస్ ఆయిల్ పేడ్ చైర్మన్ రామకృష్ణారె డ్డి,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతే రాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల అభ్యు న్నతికి విశిష్ట కృషి చేస్తున్నదని.పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకే వేంసూరు మండ లంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేపడు తున్నామని,రైతుల వ్యక్తిగత వికాసానికిరాష్ట్ర ప్రభుత్వం విశిష్ట కృషి చేస్తుందని,ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎంతో లాభదాయకమని,3సంవత్సరాలు నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడే గలిగితే 30 సంవత్స రాల వరకు మన కుటుంబాన్ని జీవన ఉపాధి కల్పిస్తూ ఆయిల్ ఫామ్ సాగు తోడ్పాటు ఇస్తుందని,కోతుల బెడద,జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని,ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ మొక్కలకు అందిస్తూ,డ్రిప్పు సబ్సిడీ సౌకర్యం కూడా కల్పిస్తుందని,రైతుకు భారం కాకుండా రవాణా ఖర్చులు కూడా ఆయిల్ఫెడ్ సంస్థనే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించి రైతుకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొఠారి అగ్రిటెక్ డ్రిప్ ఇరిగేషన్ ఏరియా మేనేజర్ నవీన్, స్థానిక నాయకులు,రైతులు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# పేదలకు నామ అభయం

- నామాలో పరిమళించిన మానవత్వం
- ఎంపీ నామ చొరవతో దక్కిన ప్రాణాలు
- నలుగురికి రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులు
- చిన్నారి వైద్యానికి ఎల్వోసి మంజూరు



**ఖమ్మం, డిసెంబర్ 19(విజయంన్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దృష్టిలో నీవు..నేను, కులం, మతం, వర్గం అనే తేడా లేదు..అందరూ సమానమే... ఎవరికి ఏ కష్టమొచ్చినా సాయమందించడమే ఆయనకు తెలును. పరిమళించిన మానవత్వంతో ఆపదలో ఉన్న వారికి అండగా నేనున్నాంటూ భరోసా ఇస్తున్నారు. సృష్టిలో మానవత్వాన్ని ఆకలింపు చేసుకుని, బాధితుల పట్ల దయ, కనికరం, ప్రేమతో పేదలను అక్కున చేర్చుకుంటూ ఆదుకుంటున్నారు ఎంపీ నామ..వెలకట్టలేని, మాటలకందని మానవత్వంతో నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంపీ నామ తాజాగా అనారోగ్యంతో అపదలో ఉన్న నలుగురు పేదలకు రూ.7 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులను ఇప్పించి, వారి ప్రాణాలు కాపాడారు. ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ, పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందిపడుతున్న మండలంలోని అమ్మపేట గ్రామానికి చెందిన వల్లభి మంగతాయమ్మ పరిస్థితి గురించి ఎంపి నామకు వివరించారు. ఆమెను ఆదుకుని, ప్రాణాలు కాపాడాలని కోరగానే నామ సత్వరమే స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి, లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. అలాగే ముదిగొండ మండల నేతల సిఫార్సుతో చిన్నారి బేబి ఎ.కీర్తనకు రూ. 2.50 లక్షలు, కామేపల్లి మండలం పెద్ద లక్షుతండాకు చెందిన ఎ.రాములుకు రూ.2.50 లక్షలు, ఖమ్మం నగరానికి చెందిన మరో బాధితునికి మరో లక్ష విలువైన ఎల్ఓసీ  చెక్కులను ఎంపీ నామ మంజూరు చేయించారు. ఎల్వోసీ చెక్కులను సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల నేతలతో కలిసి, బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు  నామకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పిటిసి పనుపులేటి దుర్గ. పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపిపి గురజాల హన్మంతరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, సంకుబాపన రణదీప్, వాకదాని కోటేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్,అమ్మపేట గ్రామస్తులు  వల్లభి అప్పారావు, అక్కినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారి మరమ్మత్తులు పరిశీలించిన సర్పంచ్ మర్రి



**అశ్వాపురం డిసెంబర్ 1 (విజయం న్యూస్)**

పినపాక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాలు సూచనల మేరకు, మొండికుంట గ్రామపంచాయతీలో రేగా కాంతారావు  కృషితో 27 లక్షల నిర్మాణ వ్యయంతో మంజూరు చేయబడ్డ కొత్తగూడెం టు మణుగూరు ప్రధాన రహదారి మరమ్మత్తు లను పరిశీలించిన మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్

# ఓసి -2 పవర్ సెక్షన్ సింగరేణి కార్మికుల ఔదార్యం
# రాయన్నపేట వలస గొత్తి కోయలకు దుప్పట్ల పంపిణీ



**మణుగూరు డిసెంబర్ 19( విజయం న్యూస్)**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసి 2 పవర్ సెక్షన్ కార్మికుల అధికారుల సూపర్వైజర్ల ఆధ్వర్యంలో మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రాయన్నపేట వలస గొత్తి కోయలు పాతిక కుటుంబాలకు కుటుంబానికి రెండు దుప్పట్ల చొప్పున పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, సోమవారం నాడు జరిగిన ఈ కార్యక్రమానికి పవర్ సెక్షన్ ఇన్ ఛార్జ్ ఇంజనీర్ పి సాయినాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల ఔదార్యం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పవర్ సెక్షన్ కార్మికులను ఆయన అభినందించారు, తోటి వారిని ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరెందులోనూ లభించదని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, టీబీజీకేఎస్ నాయకులు సామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒకవైపు సింగరేణి ఉద్యోగులుగా సమస్త పట్ల అంకిత భావంతో పనిచేస్తూనే సింగరేణి సేవా సమితి కార్యకర్తలుగా పలు సామాజిక సేవలు నిర్వహిస్తున్న సేవా సమితి సభ్యులను ఆయన అభినందించారు,ఇంకా బానోత్ కృష్ణ, చిట్టూరి రవిబాబు తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సెక్షన్ ఇంజనీర్లు ఏ రామదాస్, శంకర్, మాదాసి శ్రీనివాస్, సూపర్వైజర్లు, నగేష్ ,సందీప్, జగన్ సమన్వయ కర్తలుగా సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా, చారి, ఉద్యోగులు మార్ఖ్వ ఆంటోనీ, కె రామ్మోహన్, మదన్ మోహన్, కోలా రమేష్, సంతోష్ చరణ్, సారయ్య ,వెంకటస్వామి, ఖాదర్, కృష్ణయ్య, బద్రు, నాగేశ్వరరావు, కొండలరావు,ఉదయ్, రాందాస్, జ్యోతి ప్రసాద్, వార్డ్ మెంబర్ నాగుల జ్యోతి, గ్రామ పెద్దలు భీమయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలకు వితరణ



**అశ్వాపురం, డిసెంబర్ 19,(విజయం న్యూస్)**

మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి నారాయణ నాగమణి దంపతుల ప్రథమ పుత్రుడు చిరంజీవి లోకేష్ జ్ఞాపకార్థం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపయోగంలో లేని బల్లలను బాగు చేయించుట కొరకు ఓరుగంటి వెంకటేశ్వర్లు తన మనవడి జ్ఞాపకార్థం పదివేల రూపాయలను వితరణగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు సోమవారం అందజేయడం జరిగినది. పాఠశాల పిల్లల సౌకర్యార్థం ఎటువంటి వసతులు అవసరమైన మా కుటుంబాన్ని సంప్రదించవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయనమ్మ సామ్రాజ్యం, కూరపాటి శ్రీనివాసరావు, నాగేంద్ర, ఓరుగంటి బిక్షమయ్య కుటుంబ సభ్యులు, సన్నిహితులు రాగి అరుణాచారి, ఉప సర్పంచ్ భూక్య చందూలాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## -ఎమ్మెల్యే రాములు నాయక్





**ఏన్కూరు, డిసెంబర్ 19 (విజయం న్యూస్)**

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో క్రిస్మస్ పర్వదిన కానుకలను ఎమ్మెల్యే క్రైస్తవ సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. తొలుత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎంపీపీ వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, సర్పంచ్ చిర్రా రుక్మిణి, తాసిల్దార్ కాసిం, ఎండిఓ అశోక్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీల రాకకు సన్నాహాలు




**ఏన్కూరు, డిసెంబర్ 19 (విజయ న్యూస్)**

మండలంలో సాగుచేసిన మిర్చి కోతలకు సమయం దగ్గర పడడంతో వలస కూలీలను రప్పించేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి ఏటా మిర్చి కోతలకు మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, చతిస్గడ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస కూలీలు ఏన్కూరు మండలానికి వస్తుంటారు. గత ఏడాది సుమారు 15 వేల మంది వరకు వచ్చారు. మండలంలో సుమారు 8 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఎకరానికి సుమారు లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. తీరా పంట కాపు కోస్తున్న తరుణంలో ఎర్రనల్లి తామర పురుగు ఉధృతంగా వ్యాపించడంతో దిగుబడులు తగ్గుతాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఎకరానికి 30 కింటాళ్లు వరకు దిగుబడులు వస్తాయి. అయితే తెగుళ్లు సోకిన ఫలితంగా దిగుబడులు సగానికి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే మరికొద్ది రోజుల్లోనే మిర్చి కోతలు వస్తుండడంతో వలస కూలీలు సైతం ఇప్పుడిప్పుడే మండలానికి వస్తున్నారు. వలస కూలీలను తీసుకొచ్చేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఏపీ డి



**ఏన్కూర్, డిసెంబర్ 19 (విజయ న్యూస్)**

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నర్సరీలను ఏపీ డి శ్రీదేవి సోమవారం పరిశీలించారు. జన్నారం, నాచారం, రేపల్లెవాడ, భగవాన్ నాయక్ తండ, నూకలంపాడు తదితర గ్రామాల్లోని నర్సరీలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. బ్యాగ్ ఫిల్లింగ్ ను పరిశీలించారు. నర్సరీలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. త్వరిగతిన పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## రమేష్ బౌతిక దేహానికి నివాళి అర్పించి, శ్రద్ధాంజలి గటించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**అశ్వాపురం, డిసెంబర్ 19, (విజయం న్యూస్)**

ప్రమాదవషాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్రం రమేష్ పార్థివ దేహానికి సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నయీమ్, జూపెల్లి కిరణ్, మర్రి రాంబాబు, డేవిడ్, కాలవ సంసోన్, మేకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 'ప్రెస్ క్లబ్' లొల్లి షురూ

## – వేరువేరుగా ప్రెస్ క్లబ్ కమిటీలను నియమించిన ఆయా సంఘాలు

## – ఎన్నో ఏళ్లుగా పెరుగుతున్న లొల్లి – పెస్ క్లబ్ కు ఎన్నికలు తప్పదా..?

(ఖమ్మం ప్రతినిధి–విజయంన్యూస్)

ఖమ్మం ప్రెస్ క్లబ్ పంచాయతీ తారాస్థాయికి చేరే అవకాశం కనిపిస్తోంది.. ఏళ్ల తరబడి ఎన్నికలకు నోచుకోకుండా, నూతన కమిటీలు లేకుండా పెండింగ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ కు ఇప్పుడు పోటీలు పడి ఆయా యూనియన్లు కమిటీలు వేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.. గతంలో జర్నలిస్టుల మధ్య అంతర్గతంగా ఉన్న ఈ ప్రెస్ క్లబ్ పంచాయతీ కాస్త ఇప్పుడు బహిర్గతమైంది.. ఉన్నట్లుండి ఒక్కరోజు వ్యవధిలోనే రెండు యూనియన్లకు ఏర్పాటు కావడంతో జర్నలిస్టుల మధ్య వర్గపోరు భగ్గుమన్నట్లే కనిపిస్తోంది.. అసలు ప్రెస్ క్లబ్ ఎవరిది..? ప్రెస్ క్లబ్ కమిటీ ఉండాలంటే నిబంధనలు ఎలా ఉంటాయి..? ప్రెస్ క్లబ్ బాధ్యత ఎవరు నిర్వర్తించాలి.. కమిటీలో బాధ్యులుగా ఎవరు ఉండాలి..? ఎవరికి హక్కులుంటాయి..? అనే విషయాలపై కొంత మంది సీనియర్ పాత్రికేయులు వివరాలు వెల్లడిస్తున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఎందుకు రెండు వర్గాలు ఏర్పడ్డాయి.. రెండు కమిటీలను ఎందుకు ప్రకటించారో తెలుసుకోవా లంటే ఈ దిగువ వార్తను చదవాల్సిందే..ఖమ్మం పట్టణంలోని జర్నలిస్టులందరు కలిసి గత 20ఏళ్ల క్రితం ఒక పత్రిక జర్నలిస్ట్ కు ఓ నాయకుడికి జరిగిన సంఘటనలో ఆనాడు ఉన్న జర్నలిస్టులందరు ఐక్యమై నాయకుడిపై పోరాటం చేసి విజయం సాధించారు. అది చిన్న పంచాయతీ అయినప్పటికి జర్నలిస్టుల ఐక్యమత్యం ఆనాడు పార్టీలపై పై చెయ్యి సాధించేలా చేసింది. ఆనాడు వేరే సంఘాలు లేవు.. ఏపీడబ్ల్యూజే సంఘం మాత్రమే ఉండేది. విలేకర్లు చాలా తక్కువ ఉన్నారు.. జిల్లాకు స్టాఫర్లు మాత్రమే ఉండేవారు.. అతితక్కువ మంది పనిచేశారు. ఆ తరువాత కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన జర్నలిస్ట్ సంఘం ఏర్పడింది. అయితే ఆ సంఘం మొదటి నుంచి ఆ పార్టీలకే పరిమితమైంది.. ఐజేయు సంఘంతో ఏనాడు పోటీ పడలేదు. కాగా ఆ తరువాత ప్రస్తుతం విధుల్లో ఉన్న జిల్లా స్టాఫర్లు, పట్టణంలోని అన్ని విభాగాల జర్నలిస్టులతో, ఖమ్మం పట్టణంకు సమీపంలో మండలాల జర్నలిస్టులను పిలిచి మున్సిపల్ భవనంలో సమావేశం నిర్వహించి ఆనాడు తాత్కాలిక కమిటీని ఫామ్ చేశారు. అనంతరం 1997లో ఐక్యకమిటీని ఏర్పాటు చేశారు. అది కాస్తా 1998లో ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీగా నామకరణం చేసుకుని ఆనాడు ఎంపీగా ఉన్న తమ్మినేని వీరభద్రంతో మాట్లాడి ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో స్పందించిన తమ్మినేని వీరభద్రం ఎంపీ పండ్స్ నుంచి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయగా, స్థలం కోసం ఆనాటి కలెక్టర్ గిరిదర్ ను కలిసి జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తమ్మినేని వీరభద్రం మాటిచ్చారు. ప్రభుత్వం నుంచి స్థలం ఇస్తే నిర్మాణం చేసుకుంటామని కోరడంతో స్పందించిన కలెక్టర్ స్థలం చూపించి, ఆ స్థలం కేటాయించిందేకు కావాల్సిన నిబంధనలను జర్నలిస్ట్ కమిటీకి సూచి ంచారు. అనంతరం బస్టాండ్ కు అతి దగ్గర్లో ఉన్న ఆర్అండ్ బీ గ్రెస్ హౌజ్ వద్ద స్థలాన్ని కేటాయించారు. దీంతో ఆనాడు ఉన్న జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ నూతన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణం కావడం, ఆ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. కొద్ది సంవత్సరాల పాటు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ను నడిపించారు. కాగా కొద్ది సంవత్సరాల తరువాత జర్నలిస్టుల మధ్య కొంత మనస్పర్థలు రావడంతో ప్రెస్ క్లబ్ వైపు చూసే పరిస్థితి లేకుండాపోయింది. కొంత మంది కమిటీ బాధ్యులు ఉన్నప్పటికి పెద్దగా పట్టించుకునే వారు కాదని పలువురు ఆభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ ఉద్యమం సమయంలో అల్లం నారాయణ నాయకత్వంలో టీజేఎఫ్ యూనియన్ రావడం, ఆ యూనియన్ తరుపున ఖమ్మంలో కొంత నాయకత్వం ఏర్పాటు కావడం, నూతన కమిటీ రావడం జరిగింది. ఈ సందర్భంలో ఒకానోక దశలో అన్ని యూనియన్ల బాధ్యులందరు కలిసి ప్రెస్ క్లబ్ పున:ప్రారంభించాలని అనుకుని పనులు చేసే క్రమంలో కొంత గ్యాఫ్ ఏర్పడింది. దీంతో మల్లి మొదటికి వచ్చిందనుకుంటున్న సందర్భంలో ఆనాడు కొంత మంది స్టాఫ్ రిపోర్టలు కల్పించుకుని ప్రెస్ క్లబ్ ను పున:ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రెస్ క్లబ్ కు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఎవరో ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రెస్ మీట్లు జరుగుతున్నాయి. కాలక్రమేనా నడుస్తోంది. ఇటీవలే కొంత వరకు ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ల సంఖ్య పెరిగింది. నిర్వాహణ బాగుండటం వల్ల ప్రెస్ మీట్లు పెరిగినట్లు పలువురు జర్నలిస్టులు చెబుతున్నారు.




### ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు ఐదేళ్లుగా ప్రయత్నాలు..?

ప్రెస్ క్లబ్ ను కొంత మంది ఒపెన్ చేయించారు కానీ ఆ క్లబ్ కు దశనిర్దేశం చేసేవారు కరువైయ్యారు. రెండు, మూడు యూనియన్ల బాధ్యులు వాళ్ల మీటింగ్ లను నిర్వహించుకోవడం వెళ్లిపోవడం మినహా ఏ రోజు ప్రెస్ క్లబ్ గురించి పట్టించుకోలేదనే విమ్మర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు జర్నలిస్టులు ప్రయత్నాలు చేశారు. కానీ ఆ ప్రయత్నాలు విఫలమైయ్యాయి. ఒకరినోకరు నమ్మకపోవడం, జర్నలిస్టుల మధ్య నమ్మకాలు లేకపోవడం, యూగో అనే ట్యాగ్ ఉండటంతో నూతన కమిటీ ఏర్పాటు జరగలేదు. దీంతో ప్రెస్ క్లబ్ కు ఇన్ చార్జ్ లను నియమించి ఆ ప్రెస్ క్లబ్ ను కొనసాగిస్తున్నారు.

### రెండు యూనియన్లకు రెండు కమిటీల ఏర్పాటు

ఏళ్ల తరబడి ప్రెస్ క్లబ్ ఏర్పాటు గురించి




పట్టించుకుని యూనియన్ల బాధ్యులు ప్రస్తుతం కమిటీల పై కమిటీలు వేసుకుంటు పత్రిక ప్రకటనలు చేసుకుంటున్నారు. ఇటీవలే టీజేఎఫ్ కు సంబంధించిన యూనియన్ నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయగా, రెండు రోజుల్లోనే ఐజేయు సంఘం వారు మరో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం గమనర్హం. అంతేకాకుండా బహిరంగంగా ప్రకటించుకున్న పరిస్థితి.. ఆ కమిటీ, ఈ కమిటీ కలిసి మంత్రులను, ఎంపీలను, అధికా రులను కలుస్తున్నారు. అంత వరకు భాగానే ఉన్నా..? అసలు ప్రెస్ క్లబ్ ఎవరిది..? ఏదైనా ఒక్క సం ఘా నికి సంబంధించిందా..? ఒక వర్గానికి సం బంధించిందా..? అంటూ కొంత మంది న్యూట్రల్ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్న పరిస్థితి ఏర్పడింది.

### ప్రెస్ క్లబ్ ఎవరిది..? దానికి కమిటీ బాధ్యులుగా ఎవరుండాలి..?

ప్రెస్ క్లబ్ అంటే అందరికి బాధ్యతను అందించి, పుచ్చుకునే కేంద్రం. జర్నలిస్టుల నివాస కేంద్రం.. అందరు ఆ నివాస కేంద్రంలోనే ఉంటారు. ప్రతి ఒక్క జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ కమిటీపై బాధ్యత ఉంటుంది. ముఖ్యంగా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. పత్రిక స్టాఫ్ రిపోర్టర్ కు, పట్టణంలో పనిచేసే జర్నలిస్టుకు ప్రెస్ క్లబ్ బాధ్యతలను అప్పగించాల్సి ఉంటుంది. కచ్చితంగా ఏదైనా పత్రికలో జర్నలిస్టుగా రెగ్యూలర్ వార్తలు రాస్తూ, పనిచేస్తు ఉన్నవారికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నారు. ఈ కమిటీ బాధ్యుడికి అక్రిడేషన్ తో సంబంధం లేదు. ప్రభుత్వ గుర్తింపు లేదా రిజిస్ట్రర్డ్ గుర్తింపు కల్గిన పత్రిక ప్రతినిధులకు అవకాశం కల్పించేవారు. పత్రికల్లో మానేసిన, పత్రికల్లో తొలగించిన వారు కచ్చితంగా ప్రెస్ క్లబ్ పదవులకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. గతంలో కూడా జర్నలిస్టులు అదే చేస్తుండేవారు. కానీ ఇప్పుడు కొత్త కమిటీలు ఎలా ఏర్పాటు జరిగాయో అందరికి తెలిసిందే..?

### అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా..? అసలు అక్రిడేషన్ ఎందుకు..?

గతంలో చాలా తక్కువ పత్రికలు ఉండేవి.. తక్కువ మంది జర్నలిస్టులు ఉండేవారు. కచ్చితంగా సంస్థ ఇచ్చిన ఐడీ కార్డు ఉండేది.. ఇప్పటిలా కాకుండా అప్పుడు సంస్థ ఐడీ కార్డు రావడానికి కూడా చాలా సమయం పట్టేది. అక్రిడేషన్ నాటి నుంచే ఉన్నప్పటికి అక్రిడేషన్లను పెద్దగా పరిగణంలోకి తీసుకునేవారు కాదు. జర్నలిస్ట్ గానే చూసేవారు. ఎక్కడ చూసిన మర్యాద ఉండేది. అయితే ఇప్పుడు సంస్థలు పెరిగిపోవడం, రిపోర్టర్లు పెరగడంతో ఎవరు జర్నలిస్టో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. అక్రిడేషన్లు సంతలో బ్యారంగా మారిపోయాయి. రూ.20వేలు కట్టిన వారికి, రూ.30 వేలు కట్టిన వారికి రెండు సంవత్సరాలు అంటూ వేలంపాట వేసి మరి అక్రిడేషన్లను సంస్థలు అమ్ముకున్నాయి.. ఈ సంగతి అన్ని యూనియన్ల జర్నలిస్టులకు తెలుసు. తద్వారా రియల్ ఎస్టేట్స్ లో పనిచేసేవారు, ప్రైవేట్ ఉద్యోగస్తుడు, పురుగుమందులు, విత్తనాల విక్రయదారులు, డబ్బులు చెల్లించి అక్రిడేషన్ పొందారు.. ఇందులో నియంత్రణ లేకుండా పోయింది. అలాగే నిజాయితీగా ఇప్పటికి జర్నలిస్టుగా పనిచేస్తున్న కొందరికి పత్రికలు మారడంతో వారికి అక్రిడేషన్ రాలేదు. 30ఏళ్ల అనుభవం కల్గి, నేటికి జర్నలిస్ట్ గా పనిచేసిన శనగపాటి మురళీ తన అక్రిడేషన్ కోసం ఒక చిన్న పాటి యుద్దమే చేయాల్సి వచ్చింది.. అయినప్పటికి ఇద్దరు జర్నలిస్టుల పైరవీతో ఆయనకు అక్రిడేషన్ వచ్చింది. అయితే నిజంగా జర్నలిస్టులు ఎవరో యూనియన్లు గుర్తించారా..? ఫీల్డ్ పై పనిచేస్తున్న జర్నలిస్టు ఎవరు..? పైసలతో అక్రిడేషన్ తెచ్చుకున్న జర్నలిస్టులేవ్వరో గుర్తించే వారేవ్వరైనా..? ఉన్నారా..? అంతటి అక్రమాలు జరుగుతున్న పట్టించుకుని యూనియన్లు, ఇప్పుడు ప్రెస్ క్లబ్ కు మేమంటే మేమే బాధ్యులమంటూ కమిటీలు వేసుకుంటుంటే చూసేవారికి చిన్నచూపైం దని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సీనియర్ జర్నలిస్టులు స్పందించి అందర్ని ఐక్యం చేసి ఒక ప్రెస్ క్లబ్ కు ఒక్కటే కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. మరీ ఇప్పటికైనా ఖమ్మం జిల్లా జర్నలిస్టులు మారతారా.?

# నేడు కూసుమంచిలో తొలి,మలిదశ తెలంగాణ
# ఉద్యమకారుల సమన్వయ సమావేశం

## – హాజరుకానున్న రిటర్డ్ ఐఏఎస్, ముఖ్యనాయకత్వం హాజరువుతున్నారు : బత్తుల సోమయ్య



(కూసుమంచి-విజయంన్యూస్)ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 60 సంవత్సరాలు, సీమాంధ్ర వాళ్ళ పాలనలో అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతూ గోసపడ్డ తెలంగాణ ప్రజలు తమ అభివృద్ధికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే ఏకైక పరిష్కార మార్గమని భావించి బీ కుల, మత, రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు,ఉద్యోగులు, సకలవృత్తులు, సబ్బండ వర్గాలు ఏకమై ప్రపంచ చరిత్రలోనే అతి గొప్ప శాంతియుత ఐక్య ఉద్యమాన్ని నడిపి, ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఖమ్మం జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు బత్తుల సోమయ్య కోరారు. కానీ రాష్ట్రం సిద్ధించిన తరువాత ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం, వారికి తెలంగాణ ఫలాలు అందక ఎటువంటి జీవనోపాధి లేక దిన దిన గండంగా వారి జీవితాలను గడుపుతున్నారు,ఇలాంటి నిరుపేద ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవడం కోసం ప్రభుత్వం ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని: దాని ద్వారా ఉద్యమకారులకు, అమరవీరుల కుటుం బాలకు పెన్షన్, వైద్యం, విద్య , రవాణా, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు కూసుమంచిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో లి " తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక " ఆధ్వర్యంలోలి ఉద్యమకారుల సదస్సు ఏర్పాటు చేయడమైనది. కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తొలిదశ,మలిదశ ఉద్యమకారులు ఏ రాజకీయ పార్టీలతో సంబంధంలేని ఈ తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో తమ కుటుంబాలతో సహా హాజరై దీనిని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఉద్యమకారుల ఆశలు నెరవేర్చుకోవడంలో అందరూ భాగస్వాములు కాగలరని కోరుతున్నాము. **హాజరుకానున్న అతిథులు..** కూసుమంచి మండల కేంద్రంలో జరిగే ఉద్యమకారుల సమావేశానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుకులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపినాథ్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత డాక్టర్ చెరుకు సుధాకర్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత తెలంగాణ విఠల్, డాక్టర్ పృథ్వి రాజ్, డాక్టర్ శీలం పాపారావు, ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల మధు, ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్బుస్సా వేణు, శ్రీ షైక్ నభి, రమా శంకర్, దేశపాక శ్రీనివాస్, సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు.

# పదవ రోజు హజరైన 970 మంది పురుష అభ్యర్థులు...


## –తుది పరిక్షలకు అర్హత సాధించిన 592 మంది అభ్యర్థులు..







(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా సోమవారం జరిగిన దేహదారుఢ్య పరీ క్షలకు 970 మంది హజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 592 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. ఈరోజు మొత్తం1152 మంది అభ్యర్థులు హజరు కావాల్సివుండగా 970 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు.